



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 31 జులై 2025 పేజీలు 8




కృష్ణా నది వరదలపై పూర్తి

# అప్రమత్తంగా ఉన్నాం

- అధికారులందరినీ అప్రమత్తం చేశాం
- ప్రజలు ధైర్యంగా, జాగ్రత్తగా ఉండాలి
- వరదలపై వదంతులను నమ్మవద్దు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 30, మేజర్ న్యూస్ :** ఎగువన వర్షాలు పడటంతో పులిచింతల నుంచి 60 వేల క్యూసెక్కులుకు పైగా వరద నీరు రావడంతో.. ప్రకాశం బ్యారేజీ 70 గేట్లలో 55 గేట్లను అడుగుపైకి, 15 గేట్లను రెండు అడుగులు పైకి ఎత్తి నీటిని కిందకు వదిలేయడం జరుగుతోందని.. వరదల నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, అధికారులను కూడా అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ లక్ష్మీశ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. అధికారుల నుంచి వరద నీటి ప్రవాహానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో...

వరద నీటి ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా

## అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రకాశం బ్యారేజీలో వరద నీటి ప్రవాహం రాను రాను పెరుగుతున్న దృష్ట్యా అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్చార్జి కలె క్టర్ గీతాంజలి శర్మ ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి క్షేత్రాధికారులతో వరదలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీకి 3 లక్షల క్యూసెక్కుల వరద నీటి వివాహం వచ్చే అవకాశం ఉందని, 2 అడుగుల మేరకు అన్ని గేట్లను ఎత్తివేసి వరద నీటిని క్రిందకు వదిలారని, ఆ నీరు పూర్తి ఒరవడితో దిగువన ఉన్న కృష్ణాజిల్లాలోకి వస్తోందన్నారు. క్షేత్రాధికారులందరూ వారి ప్రధాన కేంద్రాల్లో అందుబా టులో ఉండి వరదనీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలన్నారు. సిబ్బందికి ఎవరికైనా సెలవులు ఇచ్చి మిగతా 2లో

## జాతీయ రహదారుల సమస్యల పరిష్కారానికి కృషి



- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కీలక భేటీ
- విజయవాడ అభివృద్ధి కొరకు నాలుగు కీలక అభ్యర్థనలు
- జాతీయ రహదారుల విస్తరణ, సబ్‌వేస్‌లు, సర్వీస్ రోడ్లపై ప్రత్యేక దృష్టి
- సానుకూలంగా స్పందించిన గడ్కరీ, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులకు ఆదేశాలు

3

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- కొత్త ఆవిష్కరణలు దిశగా ముందడుగు వేయాలి
- జీవనోపాది రుణాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 29, మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా చేస్తున్న ప్రయాణంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరముందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను

వివరాలు 2లో



## రెవెన్యూ బరితెగింపుకు

పుల్‌స్టాప్ పెట్టిన ఎమ్మెల్యే, ఆర్డీవో

- పెనుగంచిప్రోలు ఎమ్మార్వో అవినీతికి ఎట్టకేలకు బ్రేకులు
- ఆమె అవినీతి కథకు పుల్ స్టాప్ పెట్టిన ఆర్డీవో, ఎమ్మెల్యే
- ఈ మండలంలో ఇంకా ఈ ఎమ్మార్వో కొనసాగితే
- అవినీతి పుట్ట బట్టబయలు అవుతుంది

(పెనుగంచిప్రోలు, జూలై 30, మేజర్ న్యూస్)

వివరాలు 8 లో

(మొదటిపేజీ తరువాయి)

## వరద నీటి ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

ఉంటే వాటిని వెంటనే రద్దుచేసి విధులకు హాజరుకావాలని ఆదేశించారు. జలవనరుల శాఖ అధికారులు కాలువల వద్ద గట్టి నిఘా ఉంచి వరదనీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనించుకోవాలన్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అన్ని గ్రామాల్లో దండోరా వేయించిలోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఇందుకోసం గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి వెంటనే వరద సమాచార సందేశాన్ని పంపించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో వెంటనే ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటుచేసి తగిన చర్యలు తీసుకునే విధంగా పనిచేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లోని గ్రామాలను సందర్శించి వరద పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. వరద ఉధృతి ఆకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉన్నందున ఈతకు వెళ్లే వారిని వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారులు డిఎస్పి లతో సమన్వయం చేసుకొని వరద పరిస్థితులను గమనించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డీవోలు, తహశీల్దారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, జలవనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం డీఆర్డీఏ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. డీఆర్డీఏ ద్వారా అమలవుతున్న పథకాల వివరాలతో కూడిన పోస్టర్లను, కరపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో వచ్చిన వారిని ప్రోత్సహించి ఆ ఆలోచనలకు ప్రాజెక్టులుగా రూపమిచ్చేందుకు, పారిశ్రామిక యూనిట్లు స్థాపించేందుకు బ్యాంకింగ్ లింకేజీ, శిక్షణ తదితరాల ద్వారా చేయపట్టి నడిపించేందుకు వీలుగా రోజుకో శాఖ కలెక్టరేట్‌లో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఔత్సాహికులకు ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల వివరాలను కూడా తెలియజేయడం జరుగుతోందన్నారు. వచ్చే ఒకట్రెండు సంవత్సరాల్లో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలనేది లక్ష్యమని, ఇందుకోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దార్శనిక ప్రణాళికల లక్ష్యాల్లో భాగంగా 2026-27 నాటికి రూ. 4.15 లక్షల తలసరి ఆదాయం సాధించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో 2025-26లో స్వయం సహాయక సంఘాలకు దాదాపు రూ. 675 కోట్లు మేర బ్యాంక్ లింకేజీని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. అదేవిధంగా స్త్రీనిధి కింద రూ. 133 కోట్లు, ఉన్నతి కింద రూ. 9.70 కోట్లు లక్ష్యంగా ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవనోపాదుల రుణాలను సద్వినియోగం చేసుకొని తమను తమ కుటుంబాలను ఆర్థిక సాధికారత దిశగా నడిపించుకోవా లని.. రుణాల సద్వినియోగంతో స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుద్వారా తమ కాళ్లపై తాము నిలబడటమే కాకుండా మరో పది మందికి ఉపాధి కూడా కల్పించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీఆర్డీఏ అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## పోల్లోటి గ్లోబల్ స్కూల్‌లో శక్తి టీం అవగాహన



నందిగామ, జూలై 30, న్యూస్: పట్టణంలోని పోలోటి గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో శక్తి టీం నందిగామ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రాథమిక పరిచయం ఇవ్వడం జరిగింది. అలాగే గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ కు సంబంధించి మౌలిక అవగాహన కల్పించారు.అప్రమత్తత, ధైర్యం, సమయానుసారంగా పోలీసులను సంప్రదించే తీరులపై విద్యార్థులకు అవగాహన కల్పించబడింది. అత్యవసర పరిస్థితుల్లో దయల్ 100, 112,, శక్తి మొబైల్ యాప్ ఉపయోగించే విధానాలు వివరించబడ్డాయి.ఈ కార్యక్రమం ఏసీపీ ఏబిజి తిలక్ సూచనలు మేరకు,, సీఐ వై.వి.వి.ఎల్ నాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు.అవసర సమయంలో పోలీసులపై నమ్మకాన్ని పెంచడం, బాలికలలో ధైర్యాన్ని, అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

# కృష్ణానది వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

గురువారం ఉదయం నాటికి లక్ష క్యూసెక్కులకు, రెండు రోజుల్లో మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశముందని, ఈ నేపథ్యంలో కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని.. బ్యారేజీ ఎగువ, దిగువ వైపుల ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యంగా మత్స్యకారులను చేపల వేటకు వెళ్లకుండా అవగాహన కల్పించామ న్నారు. విజయవాడలో దాదాపు 43లోతట్టు ప్రాంతాలను గుర్తించామని.. వీటిని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమీపంలో పునరావాస కేంద్రాలతో మ్యాప్ చేసినట్లు తెలిపారు. ఒకవేళ ముంపు ముప్పు ఉన్నట్లయితే ఈ కేంద్రాలను తరలిస్తామని వివరించారు. డ్రెయినేజీ వ్యవస్థలు సరైన విధంగా ఉండేలా నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బుడమేరు, పులివాగు, కోతుల వాగు తదితర ప్రాంతాల విషయంలోనూ అప్రమత్తంగా ఉన్నామన్నారు. వరదలపై జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని, ఎవరైనా



సమస్యలను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని.. వచ్చే రెండు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. భయపడాల్సిన పనిలేదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహనరావు, ఈఈ ఆర్.రవికిరణ్, డీఈ ఎన్.అజయ్‌బాబు, బ్యారేజ్ జేఈ సత్య రాజేష్ తదితరులు ఉన్నారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉంచకపోతే ఆందోళన

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని. యూరియా అందుబాటులో ఉంచక పోతే వైఎస్సార్సీపీ తరుపున ఆందోళన చేస్తామని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు హెచ్చరించారు. స్థానిక అగ్రిల్యాబ్లో ఏడీఏ కార్యాలయాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే సింహాద్రి సందర్శించారు. యూరియా కొరత గురించి ఏడిఏ జయప్రదను ప్రశ్నించగా యూరియా కొరత లేదని అన్ని పీఏసిఎస్లో అందుబాటులో ఉందని చెప్పారు. చాలాచోట్ల రైతులు యూరియా దొరకడం లేదని చెబుతున్నారని ఒకసారి పరిశీలించాలన్నారు. అలాంటిదేమీ లేదని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని ఏడీఏ మాజీ ఎమ్మెల్యే సింహాద్రికి తెలిపారు. యూరియా విషయంలో పాలకులు, అధికారులు వాస్తవాలు దాస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. యూరియా అన్నిచోట్ల ఉందని అధికారులతో ప్రజాప్రతినిధులు చెప్పిస్తున్నారని అన్నారు. అవనిగడ్డలో అందుబాటులో ఉందని ఏడీఏ చెప్పగా అక్కడకు రైతులు వెళితే లేదని, నాలుగు రోజుల తరువాత వస్తుందని చెప్పారని సింహాద్రి వెల్లడించారు. ఘంటసాల మండలంలో ఘంటసాలలో నాగాయలంకలో రెండు చోట్ల మాత్రమే



యూరియా ఉందన్నారు. పాలకులు స్పందించి అన్ని పీఏసిఎస్లలో యూరియా అందుబాటులో ఉండాలని లేదంటే వైఎస్సార్సీపీ తరుపున అందోళన చేపడతామని సింహాద్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ సింహాద్రి వెంకటేశ్వరరావు, పార్టీ మండ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధార కార్యదర్శి గాజుల జయగోపాల్, మాజీ సర్పంచులు నలుకుర్తి పృథ్వీరాజ్ సైకం బాబూరావుతో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దివిసీమ గాంధీ, దివిసీమ పునర్నిర్మాత, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఆగస్టు నాలుగో తేదీ నుంచి ఏడాది పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికాలో కూడా విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు నాలుగో తేదీ ఉదయం గాంధీ క్షేత్రంలో శత జయంతి వేడుకలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. విజయవాడ, హైదరాబాద్ సహా ఇంకా అనేక మహోన్నత వేదికలపై మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి నాయకులు పెద్దసంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ దివిసీమ పునర్నిర్మాతగా మండలి వెంకట కృష్ణారావు లెగసీని, మహోన్నత రాజకీయ ఖ్యాతిని కొనసాగించటం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా నున్న సుబ్బారావు, చిలక శ్రీను బాబు, గాజుల పోతురాజు సిద్ధం చేసిన శత జయంతి వేడుకల స్టిక్కర్లు ఆవిష్కరించి కూటమి నాయకులకు అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వేంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథప్రసాద్, టీడీపీ ఘంటసాల, అవనిగడ్డ, నాగాయలంక మండలాల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, మెండు లక్ష్మణరావు, యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, పూషడపు రత్నగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, నాగాయలంక మండల జనసేన నాయకులు బండ్రెడ్డి హరి, టీడీపీ నాగాయలంక టౌన్ అధ్యక్షులు ఉప్పల ప్రసాద్, కోడూరు టౌన్ జనసేన అధ్యక్షులు కోట రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ బొప్పన భాను, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నాయకులు మండలి రామ్మోహనరావు, అన్నపరెడ్డి వెంకటస్వామి, సిద్దినేని అశోక్ నాయుడు, బాదర్లలోలక్ష్మ నాయుడు, బచ్చు శ్రీహరి, బండే రాఘవ, పర్చూరి దుర్గాప్రసాద్, సింహాద్రి పవన్, కోసూరు శివాజీ, యర్రంశెట్టి దామోదర్, మెరకనపల్లి నరేష్, తుంగల నరేష్, మత్తి శివపార్వతి, కమ్మిలి సాయి భార్గవ, మేడికొండ విజయ్, తోట సోమశేఖర్, జరుగు ఆదినారాయణ, యద్దపల్లి లక్ష్మణరావు, యద్ద శ్రీనివాసరావు, రెడ్రౌతు కృష్ణబాబు, కూరాకుల శివప్రసాద్, మండలి శివప్రసాద్, కటికల కిషోర్, ముమ్మారెడ్డి సురేష్, బచ్చు వెంకటేష్, కాగిత రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

నందిగామ, జులై 30, మేజర్ న్యూస్: మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ కె.వి.ఆర్ కళాశాలలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ షేక్ రియాజ్ పాల్గొని మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా కార్యకలాపాలు ప్రపంచానికి పెను సవాలుగా మారాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ ప్రపంచ మాఫియా, డ్రగ్స్ మాఫియా,మాత్రం ప్రజల యొక్క ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టకొని ఆశ చూపించి వారిని ఇటువంటి భయంకరమైన పనులు చేయిస్తూ, బలవంతంగా ఒకరి హక్కులను స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ ఉండదని మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పించేటందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ప్రజల యొక్క హక్కులను పరిరక్షించటం, శ్రమ,లైంగిక, దోపిడీకి గురవుతున్న వారిని గుర్తించి రక్షించడమే ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెవిఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి రాయప్ప మాట్లాడుతూ ఇప్పుడున్న కంప్యూటర్ యుగములో యువత కృషి, సంకల్పం,పట్టుదలతో బాగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, యువత సమాజంలో అనేకమైనటువంటి సవాళ్లను ఎదుర్కొని ఒక సింహం వలె తన లక్ష్యాన్ని సాధించాలని ఆ లక్ష్యాన్ని సాధించినప్పుడే యువతకు గుర్తింపు వస్తుందని ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండి, మీకు అక్రమ గంజాయి, డ్రగ్స్, మానవ సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారి కాలనీ అధికారులకు కానీ తెలియపరచినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు.మాజీ ఏజీపీలు, మట్ట ప్రసాద్, బొందలపాటి రామకృష్ణ, గుర్రాల వెంకటరత్నం, వేల్పుల స్వామి, యరగొర్ల రామారావు, కొమ్మినేని మౌళేశ్వరరావు, కంతేటి శ్రీనివాసరావు, ఆతుకూరు బాలాజీ, వేల్పుల ప్రభాకర్ రావు, మన్నెం దాస్, ఎం. ఎల్. యస్. సి స్టాఫ్, గంగా జ్యోతి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల సమస్యల పరిష్కారానికి కేశినేని శివనాథ్ కృషి

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కీలక భేటీ

## విజయవాడ అభివృద్ధి కొరకు నాలుగు కీలక అభ్యర్ధనలు

## జాతీయ రహదారుల విస్తరణ, సబ్‌వేస్‌లు, సర్వీస్ రోడ్లపై ప్రత్యేక దృష్టి

## సానుకూలంగా స్పందించిన గడ్కరీ, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులకు ఆదేశాలు

**ఢిల్లీ /విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల విస్తరణ, సబ్‌వేస్‌లు, సర్వీస్ రోడ్ల ఏర్పాటు కు ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడలోని ప్రధాన రహదారుల సమస్యలు, లోపాలు, అలాగే ప్రజల ప్రయాణ భద్రతకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో చర్చించి నాలుగు అంశాలపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి వినతి పత్రాలు అందజేశారు.

**హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి పున్నమి ఘాట్ వరకు 6 లైన్ల విస్తరణ కొరకు...** విజయవాడ–హైదరాబాద్ మధ్య జాతీయ రహదారి మార్గాన్ని మెరుగుపరచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారి ఎన్.హెచ్.–65లోని కి.మి. 238+000 (విజయవాడ వెస్టర్న్ బైపాస్) నుండి కి.మి. 270+500 (పున్నమి ఘాట్, భవానీపురం) వరకు మొత్తం 33 కిలోమీటర్ల పొడవు గల మార్గాన్ని ఆరు లైన్లుగా విస్తరించాల్సిన అవసరం గురించి వివరించారు. ఎన్.హెచ్.ఎ.ఐ సంస్థ కి.మి. 40+000 నుండి కి.మి. 270+500 వరకు 6 లైన్ల విస్తరణకు డి.పి.ఆర్ సిద్ధం చేస్తోందని..ఆ ప్రతిపాదన ప్రకారం 6 లైన్ల ప్రణాళికను కి.మి. 238+000 వరకు మాత్రమే పరిమితం చేయడం వల్ల, భవిష్యత్తులో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురుకావటంతో పాటు,ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు, కి.మి. 40+000 నుండి కి.మి. 270+500 వరకు మొత్తం ఎన్.హెచ్.–65 మార్గాన్ని 6 లైన్ల విస్తరణలో భాగంగా చేర్చాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు.

**విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్‌లో రెండు వైపులా సర్వీస్ రోడ్ల కోసం..** విజయవాడ వెస్ట్ బైపాస్ రహదారి ప్యాకేజీ 3 (పెద్దావుటుపల్లి – గొల్లపూడి)లో రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం గురించి కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన కాజా–గుండుగొలాను విజయవాడ బైపాస్ ప్రాజెక్టు నాలుగు ప్యాకేజీలుగా విభజించగా ప్యాకేజీ 3లో మాత్రం రెండు వైపులా సర్వీస్ రోడ్లను కల్పించలేదని తెలియజేశారు. ఈ రహదారి పల్లె ప్రాంతాలను విజయవాడ నగరానికి, రాజధాని అమరావతికి కలిపే దారిగా పనిచేస్తోందని తెలిపారు. ఇక్కడి ప్రజలు వ్యవసాయ వాహనాలతో, బుల్‌కార్టతో తరచూ ప్రయాణిస్తుంటారు. ఆ వాహనాలతో హైవే ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. అందువల్ల సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు.

**గొల్లపూడి-జక్కంపూడి నాలుగు లైన్ రహదారి నిర్మాణానికి నిధుల మంజూరు కోసం**

గొల్లపూడి జంక్షన్ నుండి జక్కంపూడి గ్రామం వరకు 5.5 కిలోమీటర్ల నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర రోడ్ల మౌలిక సదుపాయాల నిధి ద్వారా మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి మచిలీపట్నం–హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్.హెచ్.–65), నాగ్‌పూర్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్.హెచ్.–163జి), చెన్నై–కొల్కతా జాతీయ రహదారి (ఎన్.హెచ్.–16), విజయవాడ ఇన్నర్ రింగ్ రోడ్, జక్కంపూడి ఎకనామిక్ సిటీ రోడ్‌లను కలుపుతుందని వివరించారు. ప్రతిరోజూ సుమారు 30,000 మందికి పైగా ప్రయాణికులు ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారని, ప్రయాణదూరాన్ని తగ్గించడంతోపాటు ట్రాఫిక్ జాములను నివారించేందుకు ఈ రహదారి నిర్మాణం అవసరమని ఎంపీ కేశినేని వివరించారు. నాలుగు లైన్ రహదారి రూపంలో అభివృద్ధి జరిగితే ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగవుతుంది, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని తెలియజేశారు.

**కృష్ణలంక-ఎంజీ రోడ్, రాణిగారితోట వద్ద అత్యవసర సబ్‌వేస్‌ల నిర్మాణం కోసం...** విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని జాతీయ రహదారి పై నుండి స్థానిక రహదారులు మూసివేయబడటంతో ప్రజలు కిలోమీటర్ల పొడవునా తిరిగి ప్రయాణించాల్సి వస్తోందని తెలియజేశారు. ముఖ్యంగా సెంట్ యాన్స్ హాస్పిటల్ ప్రాంతం – కృష్ణలంక నుండి



ఎమ్.జి.రోడ్‌కి, వెటర్నరీ హాస్పిటల్ రోడ్ – రాణిగారితోట ప్రాంత ప్రజలు ఎమ్.జి.రోడ్‌కు నేరుగా చేరేందుకు సబ్‌వేల నిర్మాణం అవసరం గురించి వివరించారు. జాతీయ రహదారిపై ఈ మార్గంలో వెళ్లేందుకు అవకాశం లేకపోవటం వల్ల వైద్య సేవలు, విద్య, ఉద్యోగ ప్రయాణాలు, అత్యవసర పరిస్థితులు వంటి సేవలన్నీ తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఎంపీ తెలిపారు. ఈ సబ్‌వేస్‌లు పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగం వుంటుందని, ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ సబ్‌వేస్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపి కేశినేని అభ్యర్థనలపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే ఎన్ హెచ్ ఏ ఐ అధికారులకు ఆదేశాలను జారీచేశారు. సమస్యలు పరిష్కరించేందుకు పూర్తి సహకారం అందిస్తామని ఎంపి కేశినేని శివనాథ్ కి భరోసా ఇవ్వటం జరిగింది.

# రాష్ట్ర సమగ్రాభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు మంచి భవిష్యత్తు అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం పలు డివిజన్లకు చెందిన వారికి రూ. 53 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతి కుమార్ సొంత నిధుల నుంచి బాధిత కుటుంబా లకు అందజేశారు. ఈ సందర్భంగా



గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు, పెట్టుబడులు సాధించేందుకు, పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన చేశారన్నారు. రోజుకి 20 గంటలు పని చేస్తూ చంద్రబాబు సింగపూర్లో పర్యటించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు చంద్రబాబు,లోకేష్ అన్ని రకాలుగా కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని, కానీ ఇప్పుడు పరిశ్రమలు తీసుకువస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడలు వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువత భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తు కుతంత్రాలతో పరిశ్రమలు రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నం చేయడం బాధాకరం అన్నారు. ఈ ఆర్థిక సహాయాలను 21వ డివిజన్ కు చెందిన బత్తుల మంజులతకు కాలేజీ ఫీజు నిమిత్తం రూ.22 వేలు, పటమట 14వ డివిజన్ కు చెందిన పవన్ సాయికి కాలేజీ ఫీజు కోసం రూ.16 వేలు, 13వ డివిజన్ కి చెందిన జగ్గారావు చనిపోగా మట్టికర్చుల నిమిత్తం రూ. 5 వేలు, 11వ డివిజన్ పటమట దానయ్య బజార్ కి చెందిన లంకే గోవింద్ చనిపోగా కుటుంబసభ్యులకు రూ.5 వేలు, 5వ డివిజన్ కు చెందిన కొమ్ము కమలమ్మ చనిపోగా కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు చొప్పున ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జాస్తి సాంబశివరావు, నందిపాటి దేవానంద్, దేవరపల్లి ఆంజనేయులు, షేక్ నాగూర్, తంగిరాల ఏసోబు, బూరగడ్డ వర ప్రసాద్, హనీఫ్ తదితరులు ఉన్నారు.

# కీర్తి సురేష్‌తో ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ తాజా ప్రచారం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన స్వదేశీ బ్రాండ్, కుటుంబాలు వంట నూనెల ఎంపికలో మెరుగైన, ఆరోగ్యపూరిత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించేందుకు రూపొందించిన తన తాజా ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఈ ప్రచారానికి నూతన శక్తినిచ్చేలా జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్ మద్దతుగా నిలుస్తున్నారు. ఈ ప్రచారానికి కేంద్రంగా ఉన్న ఉద్దేశ్యం 'చూస్ బెటర్. ఈట్ బెటర్', ఆరోగ్యంపై అవగాహన కలిగిన ఆధునిక గృహిణి ఆలోచనలతో చక్కగా అనుసంధానమవుతుంది. రుచి, పోషణకు సమతుల్యత సాధించేలా ప్రతి పదార్థాన్ని చిత్తశుద్ధితో ఎన్నుకుంటూ, కుటుంబానికి ఉత్తమాన్ని అందించాలనే కీర్తి సురేష్ ప్రయత్నం ఈ ప్రచారానికి ప్రతిబింబంగా మారింది. ఆమె సహజమైన ఆకర్షణ, విశ్వసనీయత ఈ ఉద్యమానికి ఆమెను సరైన రాయబారిగా నిలిపాయి. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ఆరోగ్యకరమైన దైనందిన వంటల కోసం ఎంపిక చేయమని ఈ 'చూస్ బెటర్' ప్రచారం ద్వారా కుటుంబాలను ప్రోత్సహిస్తున్నాం.

ఈ టీవీసీ కథ, చక్కని ఇంటి వాతావరణాన్ని తలపించే వంటగదిలో మొదలవుతుంది. కీర్తి సురేష్ స్నేహితురాలు సేంద్రీయ పదార్థాలతో ఆరోగ్యకరమైన వంట చేస్తుంది, కానీ ఆమె సాధారణ నూనెను ఉపయోగిస్తున్నదాన్ని గమనించి, కీర్తి సున్నితంగా, స్పష్టంగా ఒక ముఖ్యమైన విషయాన్ని సూచిస్తారు: ఆరోగ్య స్పృహతో వంట చేస్తే సరిపోదు, వాడే నూనెను కూడా శ్రద్ధగా ఎంచుకోవాలి. ఈ సందర్భంలో, ఆమె ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను పరిచయం చేస్తూ దీనిలో ప్రత్యేకమైన విటోప్రొటెక్ట్ ఫార్ములా ఉంది, ఇది సాధారణ సన్‌ఫ్లవర్ ఆయిల్‌తో పోలిస్తే ఆహారానికి 50% వరకు ఎక్కువ విటమిన్లను అందించగలదు. ఫలితంగా, ఫియోనాతో వండిన వంటకాలు కేవలం రుచికరంగా ఉండటమే కాక, కుటుంబానికి పోషకాహార పరంగా మెరుగైన ఎంపికగా నిలుస్తాయి.

ఈ టీవీసీ గురించి తన అంతర్దృష్టులను పంచుకుంటూ, మిస్టర్ సందీప్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ – సేల్స్, సీఈవో, బంగే ఇండియా ఇలా అన్నారు, "బంగే ఇండియాలో, కుటుంబం యొక్క రోజువారీ పోషకాహారంలో వంట నూనె పోషించే కీలక పాత్రను మేము అర్థం చేసుకున్నాము. రోజువారీ వంటనూనె ఎంపికలు దీర్ఘకాలిక ఆరోగ్యంపై గణనీయంగా ప్రభావం చూపుతాయని మేము విశ్వసిస్తున్నాము.

'చూస్ బెటర్. ఈట్ బెటర్.' ప్రచారంతో, గృహిణులు రుచి లేదా సంప్రదాయంపై రాజీ పడకుండా సమాచారంతో కూడిన, ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకునేలా వారిని శక్తివంతం చేయడమే మా లక్ష్యం. ఈ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా కీర్తి సురేష్ ఉండటం మాకు సంతోషంగా ఉంది. ఆమె స్టాండర్డ్, ఆకర్షణ మా సందేశాన్ని భారతీయ కుటుంబాలకు, వంటశాలలకు సమీపంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఫియోనా ద్వారా, మేము తెలివైన వంటకాలను కేవలం ఎంపికగా కాకుండా, ఒక ఉద్యమంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాము."' టీవీసీ అనుభవం, ఫియోనాతో తన అనుబంధంపై స్పందిస్తూ, నేషనల్ అవార్డు విజేత కీర్తి సురేష్ ఇలా చెప్పారు: "ఆహారం, ఆరోగ్యం ఎప్పటికీ మన జీవనశైలిలో కీలక పాత్ర పోషిస్తాయి. వంటగదిలో మెరుగైన ఎంపికలవైపు సాధారణమైన, సాధ్యమైన మార్గాలను ప్రోత్సహించే ఫియోనా యొక్క 'చూస్ బెటర్' ప్రచారానికి మద్దతుగా ఉండడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ సానుకూల చొరవ వెనుక ఉన్న అభిప్రాయాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రతి కుటుంబం తమకు అనుగుణంగా స్వీకరించేందుకు ఇది నూతన ప్రేరణనిస్తుంది అనే నమ్మకంతో ఉన్నాను."




## 31న మహా పూర్ణాహుతి, ఆలయ ప్రవేశం

**ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున**

**విజయవాడ, జులై 30, మేజర్ న్యూస్ :** విజయవాడ, పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఈ నెల 31వ తేదీ గురువారంతో ముగియనున్నాయని ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 5,000 మందికి అన్న ప్రసాద వితరణతో కార్యక్రమం ముగియనున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని.. బుధవారం సాయంత్రం విశేష మహాశాంతి తిరుమంజనం, ధాన్యాధివాస, సర్వదైవత్య హోమాలు జరిగినట్లు తెలిపారు. 31వ తేదీన మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, కుంభాత్ బింబ సమారోహణం, కళావాహనం, ప్రథమ కళార్చనము, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు జరుగుతాయని.. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగియనున్నట్లు వివరించారు. కావున భక్తులందరూ ఈ విశేష హోమాలు, స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం వితరణను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తిరుమల తిరుపతి దేవస్థానం తరపున కోరుతున్నట్లు మల్లికార్జున తెలిపారు.

## మురళీకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు జులై 30 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో బుధవారం జరిగిన గుళ్ళపల్లి మురళీకృష్ణ పెద్దకర్మ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మురళీకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జర్నలిస్టులు ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలి

### మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు

**ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు**


**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజా హితమే లక్ష్యంగా పనిచేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు. గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదుని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్‌లో పెద్దపీటవేయడం శుభపరిణామమన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుని కార్యవర్గ సభ్యులుదుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. గౌరవాధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, నూతన అధ్యక్షుడు పి.గిరి కుమార్, కార్యదర్శి బి.డేవిడ్ రాజు, కోశాధికారి పి.రాంబాబు, ఉపాధ్యక్షుడు ఎన్.సురేష్ లను ఎమ్మెల్యేసత్కరించారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.కె.బాషా, కార్యవర్గ సభ్యులు ఎస్.నాగరాజు, సిహెచ్.మురళి, ఆర్.క్రాంతి కుమార్, యు.ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదికి వరదలు నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కృష్ణానదికి వరదలు వస్తున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాలలో, లంకగ్రామాల్లో నివసిస్తున్న ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పులిచింతల ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజీకి 65 వేల క్యూసెక్కుల వరద నీరు విడుదల అవుతోంది. ప్రకాశం బ్యారేజీకి వస్తున్న వరదకు అనుగుణంగా నీటిని కిందకు విడుదల చేస్తున్నారు.రాబోయే రోజుల్లో నదీప్రవాహం 3 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం వుంది. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంత ప్రజలకు వరద హెచ్చరికలు జారీ చేశారు.ఈ పరిస్థితుల్లో కృష్ణానదిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, నాటు పడవుల్లో ప్రయాణించడం వంటివి చేయవద్దని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యేకృష్ణప్రసాదు ఆదేశించారు.అలానే ఇసుక బస్తాలు, ఇతర రక్షణ చర్యలు చేపట్టేలా స్థానికంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడ ఎటువంటి సమాచారం వచ్చినా క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పరిస్థితిని బట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్డీఏ కూటమి నాయకులు కూడా ప్రజలను ఎక్కడికక్కడ అప్రమత్తం చేయాలన్నారు. కృష్ణానదికి వరద తీవ్రత నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని శాసనసభ్యులు కృష్ణప్రసాదు ప్రజలను కోరారు.

## కెయూతో మార్పు ట్రస్ట్ ఎంఓయూ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మహిళల అక్రమ రవాణాతో పాటు పలు సామాజిక అంశాల గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించే లక్ష్యంతో కృష్ణా విశ్వవిద్యాలయం, విజయవాడకు చెందిన మార్పు ట్రస్ట్ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. బుధవారం కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, మార్పు ట్రస్ట్ నిర్వాహకురాలు సూఈజ్ ఎం ఓ యూ పై సంతకాలు చేశారు. మహిళల భద్రత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మత్తు పదార్థాలు వాడకం వల్ల జరిగే అనర్థాలు పై అవగాహన కల్పించడం తదితర అంశాలపై ఇరువురు కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎగనామం పెట్టిన వారితోనే మరల ఆశీల పాట ఎలా పాడించారు





**కౌన్సిల్ సభ్యుడు జయేషు**

**పెడన, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ అత్యవసర కౌన్సిల్ సమావేశం వాడిగా వేడిగా చైర్పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు ఈ సమావేశం ఎజెండా కాపీలో 16 అంశాలను పొందుపరచగా జనసేన కౌన్సిల్ సభ్యురాలు రెండు అంశాలకు డీసెంట్ ప్రకటిస్తున్నట్టు సభలో పేర్కొంది. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యుడు చంద్రబాబు మాట్లాడుతూ డ్రైనేజీలో పూడికతీత పనులు పూర్తయిన తర్వాత బిల్లులు పెట్టాలని తెలిపారు. అలాగే తోటమూల ఆంజనేయ స్వామి గుడి వద్ద ప్రధాన రహదారిపై ముడుగు నీరు నిల్వ ఉంటుందని దాన్ని తొలగించే మార్గం చేయాలని అధికారులను కోరారు. జనసేన కౌన్సిల్ సభ్యురాలు తెలిపిన డీసెంట్లు దేనికి పనిచేయవని మెజార్టీ కౌన్సిల్దే ఆమోదమని సింగిల్ డీసెంట్ చెల్లదని వైసీపీ కౌన్సిల్ సభ్యుడు చంద్రబాబు బదులిచ్చారు.అంతేగాక పట్టణంలో వర్తక వాణిజ్య వ్యాపారాలపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు జరగటంలేదని దీంతో హోటలలో నాసిరకమైన ఆయల్స్ ఉపయోగించటం వల్ల ప్రజా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందని దీనిపై కమీషనర్ దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం మరొక కౌన్సిల్ సభ్యుడు మెట్ల గోపి మాట్లాడుతూ ఎజెండాలో ఉన్న అంశాలపై షాపుల అద్దెలు పెంచడం సాధారణ విషయమేనని కానీ పట్టణంలో ఉన్న కమర్షియల్ భవనాలకు రెసిడెన్షియల్ టాక్సు అధికారులు వసూలు చేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పట్టణంలో ఉన్న లాడ్జీలు ఎన్ని ఉన్నాయో తెలుసా అని టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రశ్నించారు. దీంతో అధికారి సమాధానం చెప్పలేదు. అంతేగాక కొన్ని వీధులలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు విస్మరించడం వల్ల వాళ్లు పూర్తిగా రోడ్లపైకే అనధికార కట్టడాలు కట్టారని ఇప్పుడు వాటికి రెడ్ మార్కులు వేయటం వల్ల ఉపయోగం ఏమని వాటిని పగలగొడతారా అని అధికారులను ప్రశ్నించారు.

మరొక కౌన్సిల్ సభ్యుడు జయష్ మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ కి సంబంధించిన ఆశీల పాటదారుడు వద్ద నుండి చెక్కులు తీసుకోకుండా ఆసీలు చెరువు వ్యాపారుల వద్ద నుండి ఎలా వసూలు చేసుకోమన్నారు అని కమిషనర్ను ప్రశ్నిస్తూ దీనిపై సరైన సమాధానం రాకపోతే అధికారులందరిపై ఆర్. జె.డి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. 2014-19 సంవత్సరంలో మున్సిపాలిటీకి ఇవ్వాల్సిన బాకీలు ఎగనామం పెట్టిన వారు మరల బినామీల ద్వారా ఆసీల పాటలు పాడారని వారిని ఎలా అనుమతించారని కమిషనర్ను ప్రశ్నించారు. దీంతో కమిషనర్ వదిలిస్తూ ఆశల పాట దారునికి చెక్కులు సంబంధించినవి వెంటనే అందజేయాలని రెండు నోటీసులు జారీ చేశామని మూడవ నోటీసు కూడా జారీ చేస్తామని తెలుపుతూ లేనిచో తాను డిపాజిట్ చేసిన దాని నుండి వసూలు చేస్తామని అనంతరం ఆసిరిపాటను రద్దు చేస్తామని సమాధానం చెప్పారు. జనసేన సభ్యురాలు రెండు అంశాలపై డీసెంట్ ప్రకటిస్తున్నానని తెలిపి ప్రోటోకాలపై గతంలో తనకు అన్యాయం జరిగిందని ఇప్పుడు మీరు ప్రోటోకాల్ గురించి మాట్లాడుతున్నారా అని మాట్లాడితే దానిపై చైర్మన్, కౌన్సిల్ సభ్యుడు చంద్రబాబుతో వాగ్విధానానికి దిగారు. చివరగా కౌన్సిల్ సభ్యుడు కటకం మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి తొలి అడుగు వేసింది తామేనని చెబుతూ వైసిపి హయాంలో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ఉప్పాల రాము దృష్టికి తీసుకువెళ్లాక అప్పట్లో 10 లక్షల రూపాయలతో ప్రహరీ నిర్మాణం చేయగా, అనంతరం ఐదున్నర లక్షలతో మున్సిపల్ కౌన్సిల్లో సి సి రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపితే రోడ్డు నిర్మాణం జరగకుండా ప్రస్తుత కమిటీ వారు అడ్డుకున్నారని వెల్లడించారు. ఇది ఎంతవరకు సమంజసం అని అభివృద్ధికి అడ్డం తగలటం కాదా అని ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని అందుకే లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి రావడానికి కృషి చేశామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, కార్యాలయ సిబ్బంది వైస్ చైర్మన్లు కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## షెడ్యూల్డ్ కుటుంబాలకు ఆధార్ నమోదు కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని షెడ్యూల్డ్ తెగలకు చెందిన కుటుంబాలకు నూటికి నూరు శాతం ఆధార్ నమోదు కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు. బుధవారం ఉదయం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాలో కొంతమంది గిరిజనులకు ఆధార్ కార్డు లేక ప్రభుత్వ పథకాలు పొందలేక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా వారికి ప్రత్యేకంగా ఆధార్ నమోదు చేపట్టాలని డిటి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటికి సూచించామన్నారు. గిరిజన సంక్షేమ శాఖ, యుఐడిఏఐ వారి చొరవతో జిల్లాకు ప్రత్యేకించి 20 ఆధార్ నమోదు కేంద్రాలు మంజూరు అయ్యాయని, ప్రతి రెండు మండలాలకు ఒక ఆధార్ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆధార్ సేవలు అన్ని గిరిజన ఆవాసాలకు అందుబాటులో ఉంచుతామన్నారు.జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆధార్ నమోదు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నామని, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారుల సహకారంతో గిరిజనులకు నూరు శాతం ఆధార్ కార్డులు పొందే అవకాశం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్, పాద్యమి ఐటీ సొల్యూషన్స్ ప్రతినిధులు, నవజీవన్ బాల భవన్ ట్రస్ట్ వాలంటీర్లు, షెడ్యూల్డ్ తెగల కుటుంబాలు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆ సీనియర్ నాయకుడు ఎక్కడ ?

**పార్టీలకు దూరంగా ఉంటున్న బొడ్డు**

**పట్టణ సీనియర్ నాయకుడు ఒక బొడ్డు**

**మండల సర్పంచి ఒక బొడ్డు**

**దగ్గర్లో మున్సిపల్ ఎన్నికలు**

**మరి బొడ్డును ఎమ్మెల్యే బుజ్జగిస్తారా? లేదా ?**

**నియోజవర్గ టీడీపీ పరిశీలకులు దృష్టి సారిస్తారా? లేదా ?**



**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము రాష్ట్రం మొత్తం అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి తిరిగి ఆ పార్టీ ఎమ్మెల్యే, మంత్రులు నిర్వహిస్తున్నారు. ఏడాది పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి తెలియపరుస్తూ సూపర్ సిక్స్ పథకాలు అమలు కూడా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని గడపగడపకు తెలుపుతున్నారు. కానీ పెడన పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు రెండుసార్లు పురపాలక సంఘానికి చైర్పర్సన్ గా పనిచేసిన వ్యక్తి బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాలరావు కనిపించకపోవడం పట్ల పట్టణ టీడీపీ నాయకుల్లో నిరుత్సాహం కనిపిస్తుంది. అంతేగాక రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఎలా వ్యూహాలు పన్నాలి అనే దానిపై కూడా బొడ్డు రచించిన విధంగా ఎవరు వ్యూహ రచనలు రచించలేరని పట్టణ టీడీపీ నాయకులు వాపోతున్నారు. అంతేకాక టీ స్టాల్ వద్ద బట్టీ హోటల్ వద్ద ఎక్కడ చూసినా బొడ్డు వేణు స్థానిక ఎమ్మెల్యే కార్యక్రమాలలో కనపడటం లేదని గుసగుసలు వినబడుతున్నాయి. ఈ పరిణామాలు రాబోయే మున్సిపల్ ఎన్నికలకు వైసీపీ కైవసం చేసుకునే అవకాశం లేకపోలేదు అన్న దానికి కూడా నిదర్శనంగా మారుతుంది. అంతేగాక ఒకపక్క వైసిపి నాయకులు ఈసారి కూడా మున్సిపాలిటీ మాదే అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత మున్సిపల్ ఎన్నికలలో పట్టణంలో గల 23 వార్డులలో 21 వార్డులు వైసీపీ కనీసం చేసుకుంది. ఈసారి కూడా ప్రజలు వైసీపీకి పట్టం కడతారని వైసీపీ నాయకులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ సీనియర్ నాయకుడు లేకుండా టీడీపీ వాళ్ళు రాణించగలరా అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇది ఇలా ఉండగా వైసీపీలో చైర్మన్ అభ్యర్థులు ఎక్కువగానే కనబడుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో చైర్మన్ అభ్యర్థి ఎవరనేది కూడా నేటికీ ఖరారు లేదు. ఇటు కూటమి ప్రభుత్వంలో చైర్మన్ అభ్యర్థిపై దృష్టి సారించి ఆ సీనియర్ నాయకుల్ని రంగంలోకి దింపే ప్రయత్నాలు స్థానిక ఎమ్మెల్యే చేస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

# వ్యాపారం చేయాలంటే కచ్చితంగా గుర్తింపు కార్డు ఉండాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీధి వ్యాపారస్తులు వ్యాపారం చేయాలంటే కచ్చితంగా గుర్తింపు కార్డు ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో టౌన్ వెండింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీధి వ్యాపారస్తుల సర్వేకు ఆఖరి గడువు ఆగస్టు 5, 2025 అని, సర్వేలో పాల్గొన్న వారికే ఐడి కార్డులు జారీ చేయబడునని, ఐడి కార్డులు ఉంటేనే వీధిలో వ్యాపారం చేయుటకు అనుమతి ఇవ్వబడునని టౌన్ వెండింగ్ కమిటీ తీర్మానం చేశారు. నగరంలో గల అన్ని రోడ్లను సర్వే చేసి వీధివిక్రయిదారులు వ్యాపారం చేసుకునేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అన్నారు. ప్రతిరోడ్డులో అంబులెన్స్, ఫైర్ వాహనాలు వెళ్ళుటకు నిర్ణీత స్థలాన్ని వదిలి మిగిలిన ప్రదేశాన్ని వీధివిక్రదారులకు వ్యాపార నిమిత్తం కేటాయించాలని తీర్మానించారు. నగరపాలక సంస్థలో గల ప్రతి బోర్డులో ఉన్న అన్ని సచివాలయాల్లో గల ప్రతి రోడ్డును సర్వే చేసి వాటిలో గ్రీన్, రెడ్, యెల్లో జోన్ల మార్కింగ్లను చేయాలని అన్నారు. మురుగు కాలువపై ఆక్రమణలు చేసి పారిశుధ్య పనులకు ఆటంకం కలిగి చేసే వీధి వ్యాపారస్తులను తొలగించాలని అన్నారు. ఈట్ స్ట్రీట్లో వీధి విక్రయదారుల కొత్త జాబితా తీసుకొని వ్యాపారం చేసుకునేందుకు విలువ స్థలం నిర్దేశించారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, వెండింగ్ అసోసియేషన్ మెంబర్లు, ప్లానింగ్ వెల్ఫేర్ శానిటేషన్ సెక్రటరీల సమన్వయంతో ప్రతి వీధిని సర్వే చేసి జోన్ల వారీగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్, టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ ధ్యానచంద్ర అన్నారు. వీధివిక్రయదారులు తమ వ్యాపారం నిమిత్తం ప్లాస్టిక్ బ్యాగులను వినియోగించవద్దని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని లేనిచో జరిమాన వేధించాలని అన్నారు. వారికి ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ఎలా ఉంటుంది వాటి వల్ల కలిగే అనర్థాలు పర్యావరణహితమైన వస్తువులను వాడాలన్న అవగాహన సదస్సును నిర్వహించి, వలలో చైతన్యం నింపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్, టౌన్ వెండింగ్ శర్వాని మూర్తి, టౌన్ వెండింగ్ కమిటీ కన్వీనర్, ప్రాజెక్టు ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, వీధి వ్యాపారస్తులు షేక్ సబీర్, కంకిపాటి రత్నకుమారి, పిల్లి నాగమల్లేశ్వరి,ఎం కృష్ణ మూర్తి డి.సి.పి (ట్రాఫిక్), తదితర్లు, పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ ఫార్మ్స్ కంపెనీ భూములకు సంబంధించిన సమగ్ర నివేదికను వెంటనే అందజేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అగ్రిగోల్డ్ ఫార్మ్స్ కంపెనీ భూములకు సంబంధించిన సమగ్ర నివేదికను వెంటనే అందజేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ లో అగ్రిగోల్డ్ సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరు ప్రత్యేక న్యాయస్థానం వారి ఉత్తర్వుల మేరకు అగ్రి గోల్డ్ కంపెనీ ఆస్తులను వేలం వేసి తదుపరి చర్యలు తీసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలోని గన్నవరం మండలంలో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తుల వివరాలను తెలియజేయాలని గుడివాడ ఆర్డీవోను కోరగా అందుకు గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం జిల్లా ఇన్చార్జి కలెక్టర్కు వివరిస్తూ గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో అగ్రిగోల్డ్ కు సంబంధించిన 23.92 ఎకరాల భూమి, భవనాలు, కర్మాగారాలు, యంత్ర సామాగ్రి ఉన్నాయన్నారు. ఆ ఆస్తులను తాను డిఎస్పి తో కలిసి భౌతికంగా పరిశీలించామన్నారు.దీనిపై జిల్లా ఇన్చార్జి కలెక్టర్ స్పందిస్తూ అందుకు సంబంధించిన సమగ్ర తనిఖీ నివేదిక వెంటనే అందజేయాలన్నారు. ఆ నివేదికతో పాటు గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ఆ ఆస్తులకు సంబంధించిన విలువ వివరాలను, అధికృత సంస్థ నుండి ఆ ఆస్తులకు సంబంధించిన బహిరంగ మార్కెట్ విలువను కూడా సేకరించి ఇవ్వాలన్నారు. ఆ భూములను ముటేషన్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ విషయమై గుడివాడ ఆర్డిఓ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రకారం అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులు ఆంధ్ర బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లలో తనఖా పెట్టి 90 కోట్ల రూపాయలు రుణాలు పొంది తిరిగి చెల్లించనందున బ్యాంకులవారు ఆ ఆస్తులను నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ ఎన్ పి ఏ గా ప్రకటిస్తూ ఏలూరు ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ వేసినందున ముటేషన్ చేయుటకు వీలు లేకుండా పోయిందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్కు వివరించారు.తదనంతరం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ముటేషన్ చేయనిదే వేలం వేయుటకు కూడా వీలు లేదని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సి ఉన్నందున వెంటనే ఆ భౌతిక పరిశీలన సమగ్ర నివేదికను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యమ్.వెంకటేశ్వర్ ప్రసాద్, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వివి ప్రసాద్, సిఐడి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కుమార్, అగ్రిగోల్డ్ ప్రతినిధి ఎలవర్తి శరత్ బాబు, ముడా పరిపాలన అధికారి రామారావు, గన్నవరం తహసీల్దారు శివయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత విస్మరిస్తే చట్టపర చర్యలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, వారి సంక్షేమాన్ని విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007పై జిల్లా అధికారులకు నిర్వహించిన ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ కొడుకు లేదా కూతురు ఆస్తులు రాయించుకుని తమ బాగోగులు పట్టించుకోకుండా వదిలేశారని జిల్లాలోని వృద్ధ తల్లిదండ్రులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా విన్నవించుకునేవారి శాతం ఎక్కువయ్యారన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఒక్క అధికారి వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చాలా మంది వృద్ధులు తమ పిల్లల నిరాదరణకు గురై, ఆర్థిక ఇబ్బందులతో, ఒంటరితనంతో ఎన్నో అవమానాలను భరిస్తున్నారన్నారు. సమాజంలో నిత్య కృత్యంగా జరుగుతున్న ఇలాంటి సంఘటనల పట్ల స్పందించాలని, వారికున్న హక్కులు, చట్టాలను తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులు వారి ఆస్తులను పిల్లలకు రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత వారి సంరక్షణ బాధ్యతలు తీసుకోకపోతే, చట్ట ప్రకారం అట్టి రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయవచ్చుని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం, పోషణ పట్ల వారి పిల్లలకు అవగాహన కలిగించేందుకు కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజుకు సూచించారు.

కార్యక్రమంలో ముందుగా హెరిటేజ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం పట్ల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, అదనపు ఎస్పి సత్యనారాయణ, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, బందరు, గుడివాడ ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, జూలై 30, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 11 కెవి టౌన్ ఫీడర్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. గురువారం ఉదయం 08:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు చింతలపేట, రాంనగర్, సొసైటీ పేట, పాత గన్నవరం, కొత్తపేట, ఇస్లాంపేట, శేష సాయి గార్డెన్, బీబీ గూడెం రోడ్డు, బిబి గూడెం, స్లేట్ స్కూల్ ఏరియా, గొల్లనపల్లి ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# సేవకు చిరునామా బేరక సత్యనారాయణ...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బేరక మినిస్ట్రీస్ ఫౌండర్ బి.సత్యనారాయణ ప్రథమ వర్ధంతి బుధవారం బేరక మినిస్ట్రీస్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 45 సంవత్సరాలు కృష్ణా జిల్లా వ్యాప్తంగా అనేక క్రైస్తవ మహాసభలు నిర్వహించి క్రైస్తవుల యొక్క గౌరవాన్ని ఔనత్యాన్ని పెంచిన మహనీయుడు బి. సత్యనారాయణ అని పలు వక్తలు అన్నారు. బేరక మినిస్ట్రీస్ పేరుతో అనాథ పిల్లలకు స్కూలు హాస్టల్ ఏర్పాటు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి సత్యనారాయణ అని అన్నారు. ఎందరో నిరుపేదలకు వివాహాలు జరిపించి వారి జీవితాలకు సహాయ సత్కారాలు అందించడంలో సత్యనారాయణ స్ఫూర్తి అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. బేరక సత్యనారాయణ స్ఫూర్తితో వారి కుమారుడు బేరక కిరణ్ పాల్ కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ఎన్నో పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఇతర జిల్లాల నుండి పలువురు దైవ సేవకులు మచిలీపట్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, జనసేన పార్టీ నాయకులు మాదివాడ రాము, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాష, కాళీ బేకరీ అధినేత పలయినప్ప కోటి, ఫాదర్ డానియల, సత్యనారాయణ సభ్యులు పాల్గొన్నారు. అమెరికా నుండి వచ్చిన సత్యనారాయణ మనుమరాలు ప్రసంగం పలువురిని కంటతడి పెట్టించింది.

# శంకరాపురంలో సుపరిపాలన- తొలి అడుగు




**నాగాయలంక జులై 30 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామ పంచాయితి పరిదిలో శంకరాపురం గ్రామములో సుపరిపాలన- తొలి అడుగుకార్యక్రమంలో భాగముగా నాగాయలంక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెండు.లక్ష్మణరావు,దివి మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ మండవ బాలవర్ధిని రావు,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత,ప్రస్తుత మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్,నాగాయలంక మండలం ప్రజా పరిషత్ సభ్యులు లంకె శ్రీనివాస ప్రసాద్,కొక్కిలిగడ్డ నాగరాజు,సంగమేశ్వర రావు,వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ అభిమానులు కస్టర్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు గడప, గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి కరపత్రాలు రూపములో ముద్రించి కుటుంబ పెద్దలకు తెలియపరుస్తూ వారియొక్క అభిప్రాయాలు,సమస్యలు తెలుసుకొనుచు పరిష్కార మార్గమునకు కృషి చేస్తామని శంకరాపురం,సంగమేశ్వరం,గ్రామస్తులకు తెలియజేసినారు.

# కపిలేశ్వరపురంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా





**పమిడిముక్కల జులై 30 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో పలు కుటుంబాలను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం పరామర్శించారు. ముందుగా గ్రామంలో చిగురుపాటి నారాయణరావు భార్య ఇటీవల మరణించగా ఆ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం గ్రామంలోని అసిలేటి బుచ్చిబాబు ఇటీవల మృతి చెందగా బుధవారం ఆయన పెద్దకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్ రాజా పాల్గొని బుచ్చిబాబు చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చివరగా గ్రామంలో బండి నాగభూషణం ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పార్టీ నాయకులు కొల్లిపర బాబి, చాట్ల రమేష్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారలు



**రెడ్డిగూడెం, జూలై 30, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు విశేష సేవలందించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు. రెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం రెడ్డిగూడెంలో బుధవారం జరిగింది. చైర్మన్ గా ఉయ్యూరు సుబ్బారెడ్డి (టీడీపీ), సభ్యులుగా చేపలమడుగు కాంతారావు (జనసేన), బలగాని గోపి (బీజేపీ) బాధ్యతలు స్వీకరించారు. కూనప రాజు పర్వ సొసైటీకి చైర్మన్ గా రాయుడు వెంకటేశ్వరరావు, సభ్యులుగా సంగం శివ, పాలంకి గోపాలరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఆరు గ్రామాల పరిధిలోని రైతులంతా ఈ సొసైటీలో సభ్యులైన అందరికీ తలలో నాలుకలాగా సేవలందించాలని నూతన కమిటీకి సూచించారు. రాజకీయాలకు అతీతంగా సొసైటీ సభ్యులకు రుణాలు, సకాలంలో అందజేయాలని సూచించారు. వారికి రాయితీపై ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే ఎరువులు, విత్తనాలు, ఇతరత్రా సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. అన్నదాతలకు ఎటువంటి సమస్యలున్నా తక్షణమే స్పందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి, జానలపాటి వేణుగోపాల రెడ్డి, డి సి చైర్మన్ కొల్లి శ్రీనివాసరెడ్డి, పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, పాలంకి మురళి మోహన్ రెడ్డి, చేబ్రోలు రాజు,, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలిఅడుగు'కు విశేష స్పందన



**రెడ్డిగూడెం, జూలై 30, మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలో నిర్వహి స్తున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. రెడ్డిగూడెంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. భారీ జన సందోహం నడుమ ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రతి గడపకు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో తొలివిడత ఏడు వేల రూపాయలు జమ కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఉచిత ఇసుక పాలసీ, అమలు చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిన పథకాలను కూడా అమలు పరుస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తూ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కనుక ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.రెడ్డిగూడెంలో కూటమి నాయకులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి ఘన స్వాగతం పలికి, శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటికి పరిష్కారినికి కృషి చేస్తామన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో "సుపరిపాలనలో తొలి అడుగు"



**ఘంటసాల, మేజర్ న్యూస్** : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో 3వ బూత్‌లో బుధవారం "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు, శ్రీకాకుళం ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న వాటిని నోట్ చేసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఉప సర్పంచ్ నాంజీ, టీడీపీ నాయకులు జీళ్ళ శ్రీనివాస్, మాదాసు విజయ్, కో కన్వీనర్ అరేపల్లి డాంగే కుమార్, టి. సూరిబాబు, వార్డు సభ్యుల కొడాలి సాంబశివరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయండి....



**పామర్రు జులై 30 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ శాసనసభ్యులు కేలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పార్టీ నాయకులు తో కలిసి పామర్రు తహసిల్దార్ జి. రవికాంత్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. పామర్రు పార్టీ కార్యాలయం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రదర్శనగా నడిచి వెళ్లిన ఆయన తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికాంత్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అందించిన పెట్టుబడి సాయంతో తగిన సమయంలో నాట్లు వేసుకునేవారని, అయితే ఈ ప్రభుత్వ పాలనలో రైతులకు పెట్టుబడి సాయం అందక, సీజన్ ప్రారంభంలో నాట్లుకు సరిపడా వర్షాలు లేక, తర్వాత అధిక వర్షాల వలన అనేక కష్టాల మధ్య మన నియోజకవ ర్గంలోని రైతులు అందరు అనేక కష్టాలు పడి నాట్లు వేశారని పేర్కొన్నారు. నాట్లు వేసిన నాటినుంచి కూడా రైతులను యూరియా కష్టాలు వెంటాడుతు న్నాయన్నారు. సీజన్ ప్రారంభానికి ముందే పంటల సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసి రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వానిదని, కానీ ఈ విషయంలో ప్రభుత్వ యం త్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. నాట్లు వేసిన పంటలకు యూరియా వినియోగం చాల ఎక్కువగానే ఉంటోందని, దీంతో యూరియా కోసం రైతులు రోజుల తరబడి రైతుసేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. రైతులకు కావాల్సి న మొత్తంలో యూరియా, ఇతర ఎరువులను తగు మొత్తంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోకపో వడం వలన, నాట్లు వేసిన రైతులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్నిచోట్ల యూరియా నిల్వలు ఉంటున్నప్పటికీ కొంతమంది భూస్వాముల జోక్యంతో వారి అనుయాయులకు అవసరమైన దానికంటే ఎక్కువ మొత్తంలో యూరియా ఇవ్వడం వలన కొన్ని చోట్ల చిన్న, సన్నకారు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

పామర్రు నియోజకవర్గంలో గల 47 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కూడా తగిన మొత్తంలో యూరియా, ఇతర ఎరువుల కొరత వలన కలిగిన అవకాశాన్ని, బహిరంగ మార్కెట్‌లోని ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు, డీలర్లు అనుకూలతగా మార్చుకొని స్టాకు లేదని కృత్రిమ కొరత సృష్టించి, కాంప్లెక్స్, గుళికలు కొంటే గాని యూరియా ఇస్తామని నిబంధనలు పెడుతున్నారని ఆరోపించారు. కావున రైతుల ఇబ్బందులను పరిశీలించి, పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళీ ప్రభుత్వం సకాలంలో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు యూరియా, ఇతర అవసరమైన ఎరువులు సరఫరా చేయుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించామని తెలిపారు. ఈ సమస్య ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో మరింత తీవ్రంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా భవిష్యత్తులో ప్రణాళిక ఉంటుందని అనిల్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు శొంఠి వెంకటేశ్వర రావు, మందా శ్రీనివాసరెడ్డి, తాడిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు దేవాంగ యూత్ ఆర్థిక సహాయం



పెడన, మేజర్ న్యూస్: గూడూరు మండలంలోని కప్పలదొడ్డి గ్రామంలో మేడక వినోద రావు పక్షవాతం అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం అందించమని దేవాంగ యూత్ ని కోరగా ఈలోగా నే దురదృష్టవశాస్తూ మంగళవారం రాత్రి అనారోగ్యంతో హాస్పిటల్‌లోనే మృతి చెందడంతో అంత్యక్రియలు కోసమైనా ఉపయోగపడతాయని కొంత నగరం అందించడం జరిగిందని దేవాంగ యూత్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సేకరించిన 10,558 రూపాయలను అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు. ఈ సందర్భముగా స్వచ్ఛందంగా సహకారం అందించిన వారికి పేరుపేరునా దేవంగ యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాంగ యూత్ సభ్యులు ఊటుకూరి సుధీర్ కుమార్ పింజల రవీంద్ర వుట్ల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## చల్లపల్లిలో సుపరిపాలనకు తొలిఅడుగు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం బుధవారం చల్లపల్లిలో 65, 66 బూత్ల పరిధిలో జరిగింది. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియచేసి ఆగస్టు 15వ తేదీ నుంచీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలు, పేదరిక నిర్మూలన, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, నేతలు మోర్ల ప్రసాద్, షేక్ నబీఘోరీ, అంబటి భువనేశ్వరరావు, వేముల హరికృష్ణ, షేక్ జాబీర్, షేక్ ఇబ్రహీం, కోట సత్యనారాయణ, బి.కనకదుర్గ, బోలెం నాగమణి, కుంభా కృష్ణ, దిల్షాద్ నజరానా, పఠాన్ జిలానీ, బెల్లంకొండ పోతురాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీసీఎన్సీ ఆస్తులకు రక్షణ కల్పించండి

**పామర్రు జులై 30 మేజర్ న్యూస్ :** మొవ్వ మండలం, భట్లపెనుమర్రు గ్రామంలోని సీబీసీఎన్సీ స్కూలుకు సంబంధించిన ఆస్తులను కొంతమంది అసాంఘిక శక్తులు ఏకమై కబ్జా చేయాలని చూస్తున్నారని, వారి నుండి ఆస్తులను సంరక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను సీబీసీఎన్సీ ఉయ్యూరు ఈస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సభ్యులు కోరారు. భట్లపెనుమర్రు సీబీసీఎన్సీ చర్చి పాస్టర్ రెవ.ఆర్.ఎస్.పౌల్ నేతృత్వంలో ఉయ్యూరు ఈస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సభ్యులు ఎమ్మెల్యేను పామర్రు కార్యాలయంలో బుధవారం కలిశారు. ఇటీవల ఎస్సీ సంక్షేమ బోర్డు చైర్మన్ గా నియమితులైన ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాను రెవ.ఆర్.ఎస్.పౌల్ బృందం శాలువాతో సత్కరించి, పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెవ.ఆర్.ఎస్.పౌల్ ఎమ్మెల్యేకి భట్లపెనుమర్రు గ్రామంలోని సీబీసీఎన్సీ ఆస్తులను సర్పంచ్ భర్త, ఆయన మిత్రబృందం కలిసి కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు. సీబీసీఎన్సీ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ గా ఏర్పడిన కొంత మంది గ్రామంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గత రెండు నెలలుగా ఈ విషయం జరుగుతున్న తరుణంలో కూచిపూడి పోలీసులకు, మొవ్వ ఎమ్మార్వోకు విషయాన్ని వివరించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సీబీసీఎన్సీ స్కూలు క్వార్టర్స్ గా ఉన్న ఇంటిని సీబీసీఎన్సీ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండేటి కృపారావు, సర్పంచ్ భర్త మరి కొంతమందితో కలిసి జేసీబీతో దుర్మార్గంగా కూలదోశారని చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కౌన్సిల్ ప్రతినిధిగా ఆలూరి విలయం కేరీ, సభ్యులు దీనిపై పోరాడుతున్నారని తెలిపారు. తమ సంస్థ ఆస్తులు సంఘ విద్రోహశక్తుల చేతిలో అన్యాక్రాంతం కాకుండా చూడాలని, 100ఏళ్ల పైబడి చరిత్ర ఉన్న ఆస్తులను పరిరక్షించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రెవరెండ్ పాస్టర్ యేసుదాసు, సెక్రటరీ వల్లూరు రవి, పాస్టర్ డేవిడ్, పాస్టర్ రవికుమార్, పాస్టర్ సాల్మన్, పాస్టర్ మాసిలామణి, ఆలూరి విలియం కేరీ, ఫీల్డ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



# నందిగామ పట్టణాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, జులై 30, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో కాలువ (షిల్ట్) పూడికతీత పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్‌తో పాటు కూటమి నేతలు కలిసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. నందిగామ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ కాలువ పూడికతీత పనులు కీలకమైనవని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. "పట్టణంలో శుభ్రత, పరిశుభ్రతను మెరుగుపరచడంతోపాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను తగ్గించేందుకు ఈ పనులు దోహదపడతాయి. ప్రజల సౌకర్యం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది," అని ఆమె అన్నారు. ఈ పనులకు రూ.15 లక్షల నిధులను ఆర్థిక శాఖ (ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్) ద్వారా మంజూరు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్‌లోవ రాజ్, స్థానిక కూటమి నేతలు, అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పనులు పూర్తయితే, నందిగామలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడడంతోపాటు, పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారనుంది. ఈ కార్యక్రమం స్థానికుల నుండి సానుకూల స్పందనను రాబట్టింది. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా

# స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుదవారం స్థానిక కార్యాలయంలో రెడ్ క్రాస్ స్వచ్ఛంద రక్తదాన శిబిరం వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా ఆగస్ట్ 4వ తేదీ ఉదయం 9గంటలకు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ, మోపిదేవి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్సలు పొందే రోగులు, క్షతగాత్రులకు రక్తం అవసరం పెరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. డిగ్రీ చదివే విద్యార్థులు, యువత, జనసైనికులు, తెలుగు యువత కార్యకర్తలు, దివిసీమ రక్తదాతలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, ఎంపీటీసీ బొప్పన భాను, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమా మహేశ్వరరావు, విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్, రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, బండే రాఘవ, యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్నా), దేవనబోయిన కేశవ నారాయణ, కమ్మిలి సాయి భార్గవ్, గరికపాటి శ్రీనివాసరావు, కోనేరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## అవనిగడ్డలో విస్తృతంగా సుపరిపాలనలో తొలి అడుగు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అవనిగడ్డలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుంది. బుధవారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో రెండవ వార్డు బందలాయి చెరువు ప్రాంతాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాలను నిర్వహించగా, ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు నేతృత్వంలో లంకమ్మ మాన్యం ప్రాంతంలో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమిపాలనలో అభివృద్ధిని గురించి వివరించారు. ఆయా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. వీరితో పాటు కొండవీటిలోకేశ్వరరావు తమ్మిలి భారీ బాబు సింహాద్రి మోక్షనంద్ పంచకర్ల శ్రీను, తదితరులు పాల్గొనగా లంకమ్మ మన్యంలో పర్చూరు దుర్గాప్రసాద్ బండి రాఘవ ఘంటసాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీనివాస్ కావేటికి మూడు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు





**అమరావతి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ గుర్తింపు పరంగా ఒక చారిత్రాత్మక సంవత్సరంలో ప్రముఖ న్యాయ నిష్ణాతులు మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ శ్రీనివాస్ కావేటి, అంతర్జాతీయ మానవ హక్కులు, న్యాయ సంస్కరణలు, ప్రపంచ న్యాయ వాదానికి చేసిన విశేష కృషికి గాను 2025లో మూడు ప్రతిష్టాత్మక ప్రపంచ పురస్కారాలతో సత్కరించబడ్డారు. నెల్సన్ మండేలా అవార్డు – ఆక్స్‌ఫర్డ్, యునైటెడ్ కింగ్‌డమ్ నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఆక్స్‌ఫర్డ్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో డాక్టర్ కావేటికి నెల్సన్ మండేలా అవార్డును ప్రదానం చేశారు. న్యాయ సమానత్వం, రాజ్యాంగ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడంలో ఆయన నాయకత్వానికి గుర్తింపుగా, ఆక్స్‌ఫర్డ్ లార్డ్ మేయర్, కౌన్సిలర్ లుబ్నా అర్షద్ ఈ అవార్డును అందజేశారు. "మండేలా పేరు మీద గౌరవించబడటం న్యాయం, గౌరవం కోసం జరిగే నిరంతర పోరాటాన్ని గుర్తుచేస్తుంది. ఈ అవార్డు సమానత్వం, మానవ హక్కుల విలువల పట్ల నా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని డాక్టర్ కావేటి తన స్వీకార ప్రసంగంలో అన్నారు. లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్, వాషింగ్టన్, డి.సి. 2025 ప్రథమార్థంలో, వాషింగ్టన్, డి.సి.లోని లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌లో నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ. వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా డాక్టర్ కవేటికి ఇండియన్ ఓవర్సీస్ అవార్డును ప్రదానం చేశారు. చట్టం, దౌత్యం, అభివృద్ధి, మానవ సంక్షేమ రంగాలలో భారత ప్రవాసుల ప్రభావవంతమైన కృషికి ఈ గుర్తింపు లభించింది. అలాగే గ్లోబల్ కాన్ఫెడరేషన్ ఫర్ ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్, ఇంక్. నుండి లభించింది. ఇది 2021 నుండి ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలితో ప్రత్యేక సలహా హోదాను కలిగి ఉన్న ఒక అంతర్జాతీయ సంస్థ. సుస్థిర న్యాయ అభివృద్ధి, విధానపరమైన వాదన, సామర్థ్యాల పెంపులో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, డాక్టర్ కావేటిని న్యాయ సాధికారతకు ప్రపంచ రాయబారిగా అధికారికంగా గుర్తించారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను, ముఖ్యంగా శాంతి, న్యాయం, బలమైన సంస్థల రంగాలలో సాధించడానికి ఆయన కృషి చాలా ముఖ్యమైనదని ఈ సమాఖ్య అభినందించింది.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్:** సీనియర్ సిటిజన్లు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు సూచించారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగా ధరరావు ఆదేశాల మేరకు చల్లపల్లి శ్రీఆర్యవైశ్యసంఘ భవనంలో బుధవారం సీనియర్ సిటిజన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, వృద్ధులను టార్గెట్ చేసుకుని ఆన్లైన్ మోసాలు జరుగుతున్నాయనీ, సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయన్నారు. రుణాలిస్తామంటూ అపరిచిత వ్యక్తుల నుంచీ వచ్చే ఫోన్ కాల్స్, మేసేజ్ కు స్పందిం చవద్దనీ, వాట్సాప్‌లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దనీ, బ్యాంకు ఖాతాల వివరాలు ఫోన్లలో ఎవరికీ చెప్పవద్దన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబరుకు ఫోన్చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్ఐఐ పిఎస్వి. సుబ్రహ్మణ్యం, పిఎస్ ఐ కె.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ నిర్బంధ వ్యతిరేక ర్యాలీ




**నాగాయలంక జులై 30 మేజర్ న్యూస్ :** దివి ఉపమండల రక్షణ సైన్యం ఆధ్వర్యంలో ఉప మండల మేజర్ టి ప్రసాదరావు,స్త్రీల అధ్యక్షులు మేజర్ టి.డి.ఆర్.కుమారి అధ్యక్షతనజరిగిన సమావేశంలో డి.వొ మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఒక పెద్ద బిజినెస్ అని,ప్రపంచవ్యాప్తంగా 2021 సెన్సెస్ ప్రకారం 3.6 మిలియన్ ప్రజలు వ్యభిచార వృత్తిలోనూ 27.6 మిలియన్ ప్రజలు బిక్షటన వివిధ రకాలైన లేబర్ పనుల్లోకిబలవంతంగా నెట్టివేయబడుతున్నా రని కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఏమైనా అనుమానాస్పద పరిస్థితులు కనబడితే స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఫ్ల కార్డులు తోస్థానిక రాజేశ్వరి కాలనీ నుండి మెయిన్ సెంటర్ సర్కిల్ వరకు ర్యాలి నిర్వహించి నారు. కార్యక్రమంలో యువకులఅధికారి లెఫ్టినెంట్ బి.అనిల్, సిఓడి కోటేశ్వరమ్మ, సంఘ పెద్దలు గృహ సమితి వారు మౌనస్తులు వీరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత కోసం విస్తృతంగా జాబ్ మేళాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 6వ తేదీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ.పీ.ఎస్.ఎస్.డీ.సీ) ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాను నియోజకవర్గ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర రావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, బండే రాఘవ, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వ రరావు, విద్యానికేతన్ చైర్మన్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, డిగ్రీ కళాశాల నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పృథ్వీజ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## గోపు రాజేశ్వరికి ఘన నివాళులు

**నందిగామ, జూలై 30, మేజర్ న్యూస్:** ఖమ్మం స్టడీ సర్కిల్ జూనియర్ కళాశాల అధినేత నందిగామ వాస్తవ్యులు గోపు వెంకట నరసింహారావు సతీమణి గోపు రాజేశ్వరి పెద్దకర్మ కార్యక్రమం బుధవారం ఖమ్మం కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, విద్యా సంస్థల అధినేతలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొని రాజేశ్వరికే నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. నందిగామ ప్రాంత సీనియర్ టీడీపీ నాయకులు గోపి పూర్ణచంద్రరావు, మండవ పిచ్చయ్య, పంగా సతీష్ తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గోపు అనంతగిరిధర్, గోపు లక్ష్మయ్య, గోపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక శోభ

**నమో వెంకటేశాయ మంత్రోచ్చరణతో తరిస్తున్న భక్తజన సందోహం**

**వేద పండితుల ఉపన్యాసాలు, హితోక్తులకు మంత్ర ముగ్ధులౌతున్న భక్తులు**

**ప్రశాంత వాతావరణంలో వైదిక కార్యక్రమాలు**

**ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు భక్తుల వినతి**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక పున్నమ్మతోట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వైదిక కార్యక్రమాలు అత్యంత వైభవం జరుగుతున్నాయి. అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆధ్యాతిక కార్యక్రమాలు కొనసాగాయి. ఉదయం 9 గంటల నుంచి అష్ట బంధన ద్రవ్యారాధనము, మహాశాంతి హోమములు,ఉష్టబంధనములు మద్యాహ్నం 1 గంట వరకు కొనసాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు దాతల సహకారంతో భోజన సౌకర్యం కూడా ఆలయ కమిటీ అందుబాటులోకి తీసుకువచ్చింది. సాయంత్రం 4 గంటల నుంచి విశేష మహాశాంతి తిరుమంజనము, ధాన్యాధివానము, సర్వదైవత్య హోమము, దోష ప్రాయశ్చిత హోమములు వైభవంగా జరిగాయి. దేవాలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ ప్రస్ఫుటంగా గోచరించింది. కార్యక్రమాలు విజయవంతం కావడానికి, పూజాధికార్యక్రమాలకు అవసరమైన పండ్లు, పువ్వులు, ఇతర ద్రవ్వాలను దేవాలయానికి నిత్యం వచ్చే భక్తులు ఎక్కువుగా సమకూర్చారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు మల్లికార్జున, లలిత, వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు శశి కిరణ్, మురళి, ఆనంద్, భక్తులు విజయకుమార్, ప్రసాద్ రెడ్డి, సంజీవరెడ్డి, న్యాయవాదులు ప్రసాద్, ఏడుకొండలు రాజేశ్వరి, తులసి, శాంతి, మురళి దంపతులు, నారాయణ రావు అప్పారావు ఆలయ అధికారులు పాల్గొన్నారు. కాగా, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితుల ఉపన్యాసాలు భక్తులను అలరిస్తున్నాయి. హిందూమత సంప్రాదాయాలను వెల్లడిస్తూనే పిల్లలను కూడా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తీసుకురావాలని సూచిస్తున్నారు. రోజు రోజుకు భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. చివరి రోజైన గురువారం పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదాలు అందచేయనున్నారు. శ్రీవారు గురువారం ఆలయ ప్రవేశం చేయనున్నారు. ఈ సందర్భంగానే పలు కార్యక్రమాలు కూడా కొనసాగనున్నాయి.

# రెవెన్యూ బరితెగింపుకు ఫుల్‌స్టాప్ పెట్టిన ఎమ్మెల్యే, ఆర్డీవో



**పెనుగంచిప్రోలు ఎమ్మార్వో అవినీతికి ఎట్టకేలకు బ్రే కులు**

**ఆమె అవినీతి కథకు ఫుల్ స్టాప్ పెట్టిన ఆర్డీవో,ఎమ్మెల్యే**

**ఈ మండలంలో ఇంకా ఈ ఎమ్మార్వో కొనసాగితే అవినీతి పుట్ట బట్టబయలు అవుతుంది**

**పెనుగంచిప్రోలు, జూలై 30, మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్.. ఆర్డీవో బాలకృష్ణ చొరవతో సమస్య పరిష్కారం అయినట్లు పారా మౌంట్ ఇండస్ట్రీ అధినేతవెనిగళ్ళ సురేష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండల పరిధిలోని కొనకంచి క్రాస్ రోడ్‌లో గల పారామౌంట్ కంపెనీ విస్తరణ పనులపై పెనుగంచిప్రోలు మండల ఎంఆర్ఓ 8 లక్షలు లంచం, డిమాండ్ చేయటంపై ఆయన ఒకింత అసహనానికి గురయ్యారు. మండల మ్యాజిస్టేట్ అయి ఉండి ఆమె ప్రవర్తించిన తీరును ఖండించిన ఇండస్ట్రీలిస్ట్. సురేష్ కుమార్. ఇలాంటి అధికారిని నేను ఎప్పుడు చూడలేదని ఆయన ఒకింత బాధతో అవసరమైతే పరిశ్రమలైన మూసేస్థాను గాని ఇలాంటి లంచాల వ్యక్తులను నేను సహించను. అని ఆయన చేసిన ప్రకటనపై ఆర్డీవో బాలకృష్ణ,స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సత్వరమే స్పందించారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కి ప్రభుత్వం వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

తరగతిగతన సమస్యను పరిష్కరించి పనులను ప్రారంభించుకునే విధంగా కార్యచరణ చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తమకు సహకరించిన ఉన్నతాధికా రులకు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు ధన్యవాదాలు తెలియజేశారు.. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కు సహకరిస్తే ముందు ముందు రోజులలో మరెన్నో సేవ కార్యక్రమాలు, యువతకు ఉద్యోగాలు, నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు... కంపెనీలను హైదరాబాద్ కు తరలిస్తామని తాను చేసిన ప్రకటనను విరమించుకుంటున్నట్లు తెలియజేశారు. కంపెనీలు యధావిధిగా జగ్గయ్యపేట నియోజకవర్గంలోనే కొనసాగుతాయని సురేష్ పేర్కొన్నారు.

# వెట్టిచాకిరీని సహించబోము..

**మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 29, మేజర్ న్యూస్ :** ఆర్థిక ప్రయోజనాల కోసం మనుషులను అంగడి సరుకుగా మార్చి క్రయవిక్రయాలను జరిపి మానవ అక్రమ రవాణాకు పాల్పడడం, వెట్టిచాకిరి, బానిసత్వం వంటి చర్యలకు పాల్పడే వారిపై గట్టి నిఘా ఉంచి నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. నల్గొండ జిల్లా నేరేడుగుమ్మ మండలంలో విముక్తి కలిగిన వెట్టిచాకిరి కార్మికులను బుధవారం కార్మిక శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొందరు వ్యక్తులు మనుషులను అంగడి సరుకుగా మార్చి ఇతరులను విక్రయిస్తున్నారన్నారు. పనులు కల్పిస్తామని ఆశ చూపి ఇతర ప్రాంతాలకు తరలించి వెట్టి చాకిరీకి పాల్పడుతున్నారన్నారు. ఇటువంటి వాటిని నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా జూలై 30వ తేదిన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించి మానవ అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వెట్టిచాకిరీకి పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని మానవ అక్రమ రవాణా వెట్టి చాకిరి వంటి చర్యలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా నేరుడుగుమ్ము మండలంలో వెట్టిచాకిరికి పాల్పడే వారిపై నల్గొండ జిల్లా అధికారులు దాడులు చేసి వెట్టి చాకిరి కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. ఇందులో నాలుగురు వ్యక్తులు తాము విజయవాడ ప్రాంతానికి చెందిన వారమని తెలియజేయడంతో ఎన్టీఆర్ జిల్లా కార్మిక శాఖ అధికారులకు అప్పగించారన్నారు. నల్గొండ జిల్లా నేరేడుగుమ్మ మండలంలో విముక్తి కలిగిన వారిలో విజయవాడకు చెందిన దేవరగిరి శీలం వెంకయ్య ఉన్నారని వారి ఆధార్‌కార్డుల ఆధారంతో కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందని, గొల్లబ్రోలు వెంకటేశ్వర్లు, బూక్యా వెంకన్నల వద్ద ఆధార్ కార్డులు కూడా లేవని వారిని పూర్తిగా విచారించి వారి స్వస్థలాలకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఇతర ప్రాంతాలలో పనులు కల్పిస్తామని చెప్పి ఏవరైనా ముందుకు వస్తే అటువంటి వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని మోసపూరిత మాటలు నమ్మి వెట్టి చాకిరి ఉచ్చులో చిక్కుకోవద్దని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటి కమీషనర్ సిహెచ్ ఆషారాణి ఉన్నారు.



## అర్హులైన వారికి జి ప్లస్ త్రీ ఇళ్లను అందజేయడమే మంత్రి రవీంద్ర లక్ష్యం

**టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల ఒకటో తేదీన శాంక్షన్ అయిన ప్రతి ఒక్కరికి స్పౌజ్ పెన్షన్లు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం ఇవ్వడం జరుగుతుందని టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. నగరంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారించడానికి, రోడ్లపై పశు సంచారాన్ని నియంత్రించడానికి, రవీంద్ర విశేష కృషి చేస్తున్నారన్నారు. 50 ఎకరాల స్థలం పశువుల కోసం కొల్లు రవీంద్ర కేటాయించడం జరిగిందని, రోడ్లపై పశువులు సంచరించితే ఆ పశువులను బందెల దొడ్డిలో పెట్టడం జరుగుతుందని తెలిపారు. పశు యజమానులు రోడ్లమీద పశువులు తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పశు యజమానులను కోరారు. కార్పొరేటర్లు మరకాని సమతా కీర్తి మాట్లాడుతూ జి ప్లస్ త్రీ ఇళ్ళు అర్హత గల వారందరికీ ఇవ్వాలన్నదే మంత్రి కొల్లు రవీంద్ర సంకల్పమన్నారు.కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము రాళ్ల కొట్టు రాము మాట్లాడుతూ అధికార వైసీపీ కార్పొరేటర్లు ప్రభుత్వం మారినా, కౌన్సిల్ సమావేశాలు కూడా సరిగా నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్న మాట వాస్తవం కాదా? అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సత్సంకల్పంతో నగర అభివృద్ధికి, ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. భవ్య బందరు నగరాన్ని, దివ్యంగా తీర్చిదిద్దడమే కొల్లు రవీంద్ర లక్ష్యమన్నారు.పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం హైకోర్టు కౌన్సిల్ ఎజెండాలో పెట్టి చర్చించి సరైన నిర్ణయం తీసుకోమని ఐదు నెలలు కావస్తున్నా కౌన్సిల్ సమావేశం సరిగా నిర్వహించకుండా ఉండడం ప్రజలు గమనిస్తున్నారని పి. వి.ఫణి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులులోగిశెట్టి వెంకటస్వామి, బొడ్డు శ్రీనివాస్, రాజులపాటి నాగబాబు, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీ పారదర్శకంగా నిర్వహిస్తాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ పారదర్శకంగా నిర్వహిస్తామని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. కానూరు గ్రామంలో సహకార పరపతి సంఘం ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని 'గోపు' ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదన్నారు. అన్ని సహకార సంఘాల్లోనూ యూరియా డి ఏ పి కాంప్లెక్స్ ఎరువులు, పుష్కలంగా ఉన్నాయన్నారు. దేశానికి వెన్నెముక రైతేనని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులెవ్వరు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, జిల్లాలో ఎక్కడ ఎరువుల కొరత లేదని, కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి శ్రీనివాసరావు, వసు శ్రీ, రామ్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999